క్లుప్తంగా

'సాంబారి'కి సన్మానం


కొమురయ్యను సన్మానిస్తున్న నాయకులు

చిగురుమామిడి: చిగురుమామిడి మండల బీఆర్ఎస్ నాయకుడు, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సాంబారి కొమురయ్యను రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం వెంకటేశ్వర మినీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన రాష్ట్ర సమాలోచన సదస్సులో దళిత సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం జరిగిన ఈకార్యక్రమంలో దళితుల సమస్యల పట్ల నిత్యం పోరాటం చేస్తూ వారిని చైతన్య పర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్నందుకు కొంరయ్యను సన్మానించామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆల్ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపెల్లి బాపయ్య, రాష్ట్రప్రధానకార్యదర్శి మేడి మహేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాల్వల రాంచంద్రం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంచలశ్రీ, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు పారునంది జలపతి, పాల్గొన్నారు.

రుద్రారంలో మట్టి సేకరణ


మట్టి సేకరణలో బీజేపీ నాయకులు

రామడుగు: మండలంలోని రుద్రారం గ్రామంలో ఆదివారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా బీజేపీ నాయకులు ఇంటింటా మట్టి సేకరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కట్ట రవీందర్, అంజిబాబు, నరేంద్రచారి, దేవానంద్, శ్రీనివాసాచారి, శేఖర్, పురుషోత్తమాచారి, మల్లేశం, రవి, విజయ్ పలువురు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌కు విద్యార్థిని ఎంపిక


శాలువాతో సత్కరిస్తున్న బండ శ్రీనివాస్

జమ్మికుంట: పట్టణానికి చెందిన దూడపాక శ్రీవర్షిణి కరీంనగర్ జిల్లా రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైంది. నాల్గో తరగతితో సీటు సాధించిన సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, విద్యార్థినిని ఆదివారం శాలువాతో సత్కరించి, అభినందించారు. క్రీడా స్ఫూర్తిని కొనసాగిస్తూ గొప్ప ఖ్యాతి తీసుకురావాలని విద్యార్థినికి సూచించారు. ఈకార్యక్రమంలో హుజూరాబాద్ ఎంపీపీ రాణి సురేందర్‌రెడ్డి, ఎండీ అంకుషా, సలీం, తల్లిదండ్రులు దూడపాక శ్రీనివాస్, శిరీష పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు


మాట్లాడుతున్న పారునంది కిషన్

మానకొండూర్: దళితబంధు రాదని, సంక్షేమ పథకాలు కొందరికే అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పార్నంది కిషన్ అన్నారు. మండల కేంద్రంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కొందరు పనిగట్టుకొని రాష్ట్ర ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల అభిలాశ్, ఉండింటి శ్యాంసన్, పుల్లూరి శ్రీనివాస్, ఆంజనేయులు, కోండ్ర వెంకటస్వామి పాల్గొన్నారు.

ఇసుక, మట్టి మాఫియా ఆగడాలు అరికట్టాలి

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఇసుక, ఎర్రమట్టిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, మాఫియా ఆగడాలు ఎక్కువైపోయాయని చిగురుమామిడి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆరోపించారు. ఆదివారం చిగురుమామిడిలో మాట్లాడారు. అధికారులు, పాలకపక్షాలు పట్టించుకోకపోవడంతో ప్రజల సంపద అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోతోందన్నారు. శనివారం రాత్రి చిగురుమామిడి శివారులోని బోటిగుట్ట నుంచి జేసీబీ, టిప్పర్ల సాయంతో మట్టిని తిమ్మాపూర్ మండలంలోని రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలిస్తూ పట్టుబడ్డారని తెలిపారు. బీఆర్ఎస్ నేతల జోక్యంతో అధికారులు నామమాత్రపు జరిమానా విధించి వదిలేశారన్నారు. మట్టి మాఫియాను పెంచి పోషిస్తుంది బీఆర్ఎస్ నాయకులేనని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని జోస్యం చెప్పారు.


హుజూరాబాద్‌లో కుంకుమ పూజ నిర్వహిస్తున్న భక్తులు


రామడుగు: గోపాల్‌రావుపేటలో


హుజూరాబాద్‌రూరల్: చెల్పూర్ గ్రామంలో

వినాయక మండపాల్లో కుంకుమ పూజలు

హుజూరాబాద్: పట్టణంలోని సిద్దార్థనగర్‌లో ఆదివారం సిద్దార్థ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు పందిళ్ల భాస్కర్‌శర్మ ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు వీరభద్రారావు, ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.
తిమ్మాపూర్: మండల కేంద్రంలోని రచ్చబండ, హనుమాన్‌నగర్ వద్ద ఏర్పాటు చేసిన గణేశుని మండపం వద్ద భక్తులు కుంకుమ పూజలు చేశారు. భారత జాగృతి నియోజకవర్గ కన్వీనర్ పోలు రాము, సామాజిక కార్యకర్త ఎడ్ల అంజిరెడ్డి, వనిత ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.
హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్‌లో యువనేస్తం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద ఆదివారం కుంకుమ పూజ కన్నుల పండువగా నిర్వహించారు.
చొప్పదండి: పట్టణంలోని గణేశ్ మండపాల్లో ఆదివారం మహిళా భక్తులు కుంకుమ పూజ, అన్నదానం నిర్వహించారు. పట్టణంలోని ఏడు, పది, పన్నెండో వార్డుల్లో జరిగిన పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.
రామడుగు: మండలంలోని కోరటపల్లి గ్రామంలో వినాయక మండపం వద్ద ప్రత్యేకంగా నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో ఎంపీపీ కలిగేటి కవిత పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు మ్యాకల కుమారస్వామి, మర్రి తిరుపతి, లక్ష్మన్, తిరుపతి, పోచయ్య, అనిల్, రాజులతో పాటుగా మహిళలు పాల్గొన్నారు. గోపాల్‌రావుపేట శ్రీగణేశ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం చేశారు.
గన్నేరువరం: మండల కేంద్రంలోని ఒకటోవార్డు కాలనీలో గౌడ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్యగౌడ్, సుజాతల ఆధ్వర్యంలో అన్నదానం, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాగుల సాయి, బుర్ర తిరుపతిగౌడ్, బుర్ర చిన్న మల్లేశం, బీమనాతి ధర్మయ్య, బుర్ర పెద్ద తిరుపతి, జితేందర్, బుర్ర రాములు, గుండా నర్సయ్య, మహిళలు సమత, కవిత, సువర్ణ, రజిని, భారతిభాగ్య, మయూరి, వసంత, పవిత్ర, సుమ, సమత, యువకులు పాల్గొన్నారు.
అమెరికాలోని ఓహాయో రాష్ట్రం సిన్సినాటీ యూనివర్సిటీలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఆదివారం వినాయక నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోహన్‌రెడ్డి, అక్షిత, అమృత, వర్షిత, చందన్, పూర్ణ, దివాకర్, తేజేశ్వర్, సాయితేజ, సంగీత్ నితీన్‌రెడ్డి, భావన, జ్వాల, సిందూజా పాల్గొన్నారు.


గన్నేరువరంలో..


తిమ్మాపూర్‌లో అన్నదానం


రామడుగు: కోరటపల్లిలో కుంకుమ పూజలో పాల్గొన్న ఎంపీపీ కవిత


గన్నేరువరం: వినాయక పూజలో విద్యార్థులు


చొప్పదండి: అన్నదానం ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ


గన్నేరువరంలో అన్నదానం

మున్నూరుకాపుల సమావేశం విజయవంతంచేయాలి


సమావేశంలో పాల్గొన్న సంఘం నాయకులు

తిమ్మాపూర్: త్వరలో జరగబోయే మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశం విజయవంతం చేయాలని సంఘంనాయకులు అన్నారు. మండల అధ్యక్షుడు మెంగని రమేశ్ ఆధ్వర్యంలో రామకృష్ణకాలనీ సత్యసాయి గార్డెన్‌లో ఆదివారం ఏర్పాటు చేశారు. మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువత అధ్యక్షుడు సల్ల మహేందర్, మల్లాపూర్ ఎంపీటీసీ పుప్పాల కనకయ్య నాయకులు కొత్త ఎంకన్న, గుమ్మడి రాజు, ముంజం శ్రీను, పర్లపెల్లి మాజీ ఎంపీటీసీ చిందం చంద్రమౌళి, బండమీది శ్రీనివాస్, గుర్రం వెంకన్న, జక్కుల రాములు, కావేటి సమ్మయ్య, పెంట రాజయ్య, మార్కొండ శ్రీనివాస్, పెంట సమ్మయ్య, చక్రం అంజయ్య, బోనాల సంపత్, మార్కొండ ఎంకన్న, పోలంపల్లి రవి, శెట్టి నరేందర్, మల్లేశం శ్రీధర్, గుమ్మడి రాజు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

వీణవంక: వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని వీణవంక ఎస్సై ఆసిఫ్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. పోలీస్ బందోబస్తు ఉంటుందని, ఊరేగింపు సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అతిగా ప్రవర్తిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు మండల సభ

రామడుగు: రామడుగు మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నామని ఎంపీడీవో భాస్కర్‌రావు తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి


గంగాధర: వీధులు శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే


చిగురుమామిడి: సుందరగిరిలో ఎంపీపీ వినీత

గంగాధర: పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సూచించారు. స్వచ్ఛ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి వీధులు శుభ్రం చేశారు. ఇంటి పరిసరాలతో పాటు మురుగుకాలువలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకూడదని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ రమ్యమహిపాల్‌రావు, ఎంపీటీసీ లక్ష్మీశంకర్ నాయకులు పాల్గొన్నారు.
రామడుగు: మండల కేంద్రంలో ఆదివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఈద్గా, గడికోట పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంజాల జగన్‌మోహన్‌గౌడ్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.
చిగురుమామిడి: పరిశుభ్రత, పచ్చదనంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఎంపీపీ కొత్త వినీత అన్నారు. ఆదివారం మండలంలోని సుందరగిరి గ్రామం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. పల్లె ప్రగతి పథకం, తదితర కార్యక్రమాలతో గ్రామాలు సర్వాంగ సుందరంగా తయారయ్యాయన్నారు. గ్రామాల్లో సేకరించే తడి,పొడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారు చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సర్పంచ్ రమేశ్, ఎంపీటీసీ తిరుపతి, ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి, వార్డు సభ్యులు కంది శంకర్, వంతడ్పుల దిలీప్‌కుమార్, పంచాయతీకార్యదర్శి రాజేశ్వర్‌రావు, సీఏలు వసంత, లత, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

లేబర్ కార్డును సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లందకుంట: భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సరిగొమ్ముల పావనివెంకటేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని సీతంపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో కార్మికుల కోసం సంపూర్ణ ఆరోగ్య పరీక్ష క్యాంపు ఏర్పాటు చేయగా ఎంపీపీ ప్రారంభించారు. పరీక్షలు లేబర్‌కార్డు కార్మికులకు పూర్తిగా ఉచితమని, 50కి పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, ఇతర కార్మికులు లేబర్‌కార్డు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రమాదం, మరణం సంభవిస్తే బీమా వర్తిస్తుందని తెలిపారు. కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటస్వామి, ఎంపీటీసీ తెడ్ల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.


క్యాంపును ప్రారంభిస్తున్న ఎంపీపీ పావని

పర్యావరణ పరిరక్షణకు పోరాడుదాం

హుజూరాబాద్: పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడుదామని సర్వాయిపాపన్న గీత కార్మిక సంఘం నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సైదాపూర్, హుస్నాబాద్, భీమదేవరపల్లి మండలాల్లో విస్తరించి ఉన్న సర్వాయి పాపన్న గుట్టలపై గ్రానైట్ క్వారీలు నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 30న ఊరేగింపు, ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సర్వాయి పాపన్న ఖ్యాతిని రక్షించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే క్వారీ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బుచ్చయ్య, శంకర్, మాటూరి శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి రాజమౌళి, రమేశ్, రాజయ్య, గట్టు వీరన్న తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

దిష్టిబొమ్మ దహనం

సైదాపూర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లును వ్యతిరేకిస్తూ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో మహిళా బిల్లు దిష్టిబొమ్మను దహనం చేశారు. 33 శాతం మహిళా బిల్లు కేవలం అగ్రకుల మహిళలకే వర్తించేలా చేశారని, డబ్బులున్నవారే మహిళా బిల్లు ద్వారా పార్లమెంట్, శాసనసభలకు వెళ్తారని ఆరోపించారు.అణగారిన వర్గాల మహిళలకు 90 శాతం అందులో ఉపకోట కేటాయించాలని ధర్మ సమాజ్ పార్టీ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి తాళ్ల నరేశ్, టీఎమ్మార్పీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు గుర్రం మల్లయ్య, తిప్పారపు రమేశ్, భూపతి, రాజేందర్, శ్యామ్, రాజ్‌కుమార్, ఆకాశ్, విశాల్, పవన్, బాబు, తిరుపతి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న డీఎస్పీ నాయకులు

సంఘాలు - నియామకం

♦ శాలివాహన సంఘం

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లి శ్రీభక్తాంజనేయ శాలివాహన సంఘాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గొల్లపల్లి రామూర్తి, అధ్యక్షుడిగా శనిగరపు తిరుపతి, ప్రధాన కార్యదర్శిలుగా గుండారపు ఐలయ్య, గొల్లపల్లి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా మోతె శ్రీనివాస్, చిలువేరి శ్రీనివాస్, కోశాధికారిగా గుండారపు బాలకృష్ణ, కమిటీ సభ్యులుగా గుండారపు శంకర్, అకారపు పాపయ్య, ఆరుట్ల రాజేందర్, లింగాల రాజు, ఆవునూరు జయకృష్ణ, గొల్లపల్లి చేరాలును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కుమ్మరి కులస్తులు పాల్గొన్నారు.

♦ చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్‌గా సాయికృష్ణ

హుజూరాబాద్: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ జిల్లా కో కన్వీనర్‌గా పట్టణానికి చెందిన నిమ్మటూరి సాయికృష్ణను ఆదివారం ప్రభుత్వం నియమించింది. కో కన్వీనర్‌గా నియమించినందుకు ఎమ్మెల్సీలు బసవరాజు సారయ్య, పాడి కౌశిక్‌రెడ్డి, ఐలమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెద్దాపురం కుమార్‌స్వామికి సాయికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.
మానకొండూర్: మానకొండూరు మండలంలోని కొండపలకల గ్రామానికి చెందిన శాతరాజు యాదగిరిని వీరనారి చిట్యాల ఐలమ్మ 125వ జయంతి వేడుకల ఆహ్వాన కమిటీ కో కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యకు రజక సంఘం నాయకులు అక్కరాజు శ్రీనివాస్, దుబ్బాక రమేశ్‌కు, పెద్దాపురం కుమారస్వామి కి ఈ సందర్భంగా శాతరాజు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు.

♦ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా..

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన రంగు భాస్కరాచారి(ఎంపీటీసీ)ని కరీంనగర్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రంగు భాస్కరాచారి మాట్లాడుతూ... నియామకానికి సహకరించిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన సేవలను గుర్తించి, పదవిని అప్పగించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

♦ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శిగా

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామానికి చెందిన ఊరడి శ్రీకాంత్‌ను బీఆర్ఎస్ రామడుగు మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. నియామక పత్రాన్ని ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శ్రీకాంత్‌కు అందజేశారు. నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తుల నిరసన


నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ నుంచి మల్యాల వైపు వెళ్లే రహదారి పందివాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ మండలంలోని రాగంపేట గ్రామస్తులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఏటా వర్షాకాలంలో వరదల కారణంగా రోడ్వ్యాంపై నుంచి రాకపోకలు నిలిచిపోతున్నాయని, బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం తగదన్నారు. ఇరవై గ్రామాల ప్రజల ఇబ్బందులను పరిష్కరించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. నిరసనకు ఎంపీటీసీలు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కుకట్ల తిరుపతి, మోడీ రవీందర్, జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మావురం మల్లికార్జున్‌రెడ్డి మద్దతు తెలిపాకారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, అశోక్, కనుకయ్య, నరేశ్, రవి, సంతోశ్, తిరుపతి, సిరవేని సంతోశ్, దీకొండ రాజు, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

♦ ఈదులగట్టెపల్లిలో గడపగడపకూ కాంగ్రెస్

మానకొండూర్: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసమస్యలు పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ మండిపడ్డారు. ఆదివారం మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామంలో గడపగడపకూ కవ్వంపల్లి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరించారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అభివృద్ధి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను వివరించారు. పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.

♦ కాంగ్రెస్‌తో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం

గంగాధర: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం అన్నారు. వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు అస్తపురం తిరుపతి, బూర్గుపల్లి, గంగాధర గ్రామాలకు చెందిన పలు పార్టీల కార్యకర్తలు మధురానగర్‌లో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, ప్రజా కంటక ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క కుటుంబానికి దళితబంధు పథకం అందలేదని, డబుల్ బెడ్‌రూం రాలేదని విమర్శించారు.

♦ ఎల్‌వోసీ అందజేత

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండకు చెందిన నాంపెల్లి జగదాంబకు మంజూరైన రూ.1.25 లక్షల ఎల్‌వోసీని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదివారం బాధితురాలి కుమారుడు వీరబ్రహ్మంకు అందజేశారు. కార్యక్రమంలో మచ్చ రమేశ్, పూసాల మహేశ్, అమరగొండ రాజేశం, యశోద రాజయ్య, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పెద్దకూర్మపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏఎంసీ చైర్మన్ గడ్డం చుక్కరెడ్డి, బందారపు అజయ్‌కుమార్, తొట్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

♦ ఆర్థిక సాయం అందజేత

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రంగాపూర్‌కు చెందిన కుడికాల అనన్య(6) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులకు హెచ్‌సీఎల్ సీనియర్ డైరెక్టర్ సబ్బని వెంకట్ ఆదివారం ఐదువేల ఆర్థిక సాయం అందజేశారు. వెంట జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, కామిని రవీందర్, కుడికాల సాయి, హుజురాబాద్ టౌన్ కన్వీనర్ ఇప్పలపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

♦ ఎమ్మెల్యే పరామర్శ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సిర్సపల్లి గ్రామ ఉపసర్పంచ్ చొక్కారావు శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతిమయాత్రలో పాడె మోశారు. అలాగే పట్టణానికి చెందిన ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ నాయకుడు జొన్నాజు రవీందర్ కుటుంబాన్ని పరామర్శించారు.
వీణవంక: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందినవారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఈటల పరామర్శించారు. వెంట నియోజకవర్గ కన్వీనర్ గౌతంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆదిరెడ్డి, మల్లారెడ్డి, చిన్న వెంకటేశ్, రాష్ట్ర నాయకులు అఖిల్ పాషా, పల్లెర్ల కిరణ్, తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి,సంతోష్, రఘువరన్, ఉన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం



జమ్మికుంట: పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పలువురు వలంటీర్లకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శివ, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.